స్థాపితం 1925 రిజిస్టరు నెం. B 45

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 276 :: హైద్రాబాద్ 8-11-1960 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

### వచ్చేయేడు ఇండియాలో ఉపగ్రహ ప్రయోగాలు?

రాజకోట, నవం 7: భారతదేశమునుండి మొట్టమొదటి సారిగా అంతరిక్షములోకి ఉపగ్రహాలు విడువ బడుతాయని అధికారికంగా తెలిసింది. ఈఉపగ్రహ ప్రయోగాలు వచ్చేయేడాది జరుగుతాయట. బెంగుళూరులో ఏర్పాటు కానున్న అమెరికా పరిశోధ కాలయముద్వారా యీ ప్రయోగాలు సాగుతాయని కూడా తెలుస్తున్నది. ఈ లోగా అహ్మదాబాద్ భౌతికశాస్త్ర పరిశోధనాలయమువారు ఉపగ్రహ సంకేతాల్ని రికార్డు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. (సేఫెన్)

### రాష్ట్రాల గవర్నర్ల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 7: రాష్ట్రాల గవర్నర్ల రెండురోజుల సమావేశము యీవేళ రాష్ట్రపతి భవనములో 90 నిముషాలు జరిగింది. రేపు రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పంత్, ఆర్థిక మంత్రి మురార్జీ, ఆహారమంత్రి పాటిల్, ప్లానింగ్ మంత్రి నందా ప్రసంగిస్తారు. రాష్ట్రాల గవర్నర్లందరూ పూర్తిగా హాజరు కావడము ఒక విశేషం. ఐదేళ్లుగా యిలాంటి సమావేశాంకురాని మైసూరు గవర్నరుకూడా వచ్చారు. ఈగవర్నర్ల సమావేశానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యము ఇవ్వబడుతుంది.

# వెనుకబడినప్రజలఅభ్యుదయానికై 3వ ప్రణాళికలో 2.60కోట్లు

## వివిధ కార్యక్రమాల నిమిత్తం రాష్ట్రం కేటాయింపు

హైద్రాబాద్, నవంబరు 7

షెడ్యూల్డు కులాలవారి విద్యా కార్యక్రమాల నిమిత్తం మూడో ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 45 లక్షలు కేటాయించింది. మురికివేటల నిర్మూలనకై హరిజనుల గృహ నిర్మాణాలకై 50 లక్షలు ఏర్పాటైంది.

ఈ మురికివేటల నిర్మూలన కార్యక్రమంలో నిర్మాణమయ్యే ఇండ్ల ఖర్చులో 25 శాతం హరిజనులే భరించుకోవాలి.

హరిజనులకు ఇండ్లస్థలాల కేటాయింపునిమిత్తం మున్సిపాలిటీలు, పంచాయిత్ సమితులకు సహాయంఇచ్చేందుకు రు. 35 లక్షలు కూడా విడిగా కేటాయించబడ్డాయి. అవరిశుభ్ర వృత్తుల్లో ఉన్న షెడ్యూల్డు కులాలవారి పరిస్థితులను అభివృద్ధి పరిచేందుకు మరో 25 లక్షల ఖర్చు తలపెట్టబడింది.

రు. 300 కన్న తక్కువ ఆదాయం గల వెనుకబడిన తరగతులవారి పిల్లల విద్యాకార్యక్రమాల క్రింద 16 లక్షలు కేటాయించారు.

విశాఖపట్నంలో సరికొత్త పద్ధతిన ఆంధ్ర షెడ్యూల్డు ట్రయిబుల సహకార ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు కూడా ఉద్దేశించబడి నడుస్తున్నది. ఈ కార్పొరేషన్‌కు 1960-61 లో 10 లక్షలు ఇచ్చారు; మూడో పంచవర్షాళికలో మరో 15 లక్షలుఇస్తారు షెడ్యూల్డు ప్రాంతాలు కానిచోట్ల ఈ సహకార సంఘాలను బలపరిచేందుకు కొత్తవి ఏర్పరిచేందుకు మరో15లక్షలు కేటాయించారు.

గిరిజనుల శిబిరాల నిర్మాణానికి విద్యావ్యాపకాలకయి 20 లక్షలు, 40 లక్షలు ఖర్చుచేయమన్నారు.

### చప్రాసీల వ్యవస్థను రద్దు చేయాలి

భారత ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

భోపాల్, నవం 7

ప్రధాని నెహ్రూ నేడిక్కడ హామీదియా కళాశాలలో ప్రసంగిస్తూ "చప్రాసీల" వ్యవస్థను తీవ్రంగా విమర్శించి ఆ ఉద్యోగాల్ని వెంటనే రద్దు చేయాలన్నారు.

ప్రతిఒక్కరూ కాయకష్టం చేయడం అవసరమంటూ యీ దేశంలో ఒక ఆఫీసర్ హోదా అతని అధీనంలో ఉన్న చప్రాసీల సంఖ్యనుబట్టి నిర్ణయించబడుతుందన్నారు. అలాంటిది ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ లేదు.

కేవలం కార్యాలయాలలో కూర్చుని కాయకష్టం చేయడానికి యిష్టపడనివారికి అధిక వేతనాల నివ్వరాదని ఆయనన్నారు.

"దేశంలో కారున్నవారికి డ్రైవరు కావాలి. డ్రైవరుకు సహాయకుడుగా క్లీనర్ ఉండాలి. క్లీనర్‌కు ఎంతమంది సహాయకు లుండాలో తెలియదు" అని శ్రీ నెహ్రూ నవ్వుతూ అన్నారు.

### మతప్రవక్తలవలెనటించి లక్షలు దోచిన దొంగలముఠా

హైద్రాబాద్, నవంబర్ 7

మతప్రవక్తలవలె నటిస్తూ నేరాలు చేయుచున్న హంసాబాయి, రాందాస్ యితర 8గురితో గూడిన ఒకముఠా విచారణ సందర్భంలో ప్రాసెక్యూషన్ పేర్కొన్న 395సాక్ష్యాలకుగాను యీతవరకు 100 సాక్ష్యాల వాంగ్మూలాలు హైద్రాబాద్ 2వ అడిషనల్ న్యాయమూర్తి శ్రీ వి. శ్రీనివాసరావు ముందు తీసుకోబడినవి.

ప్రాసెక్యూషన్ కథనం ప్రకారం పైవారందరు ముఠాగాఏర్పడి రాయచూర్ (మైసూర్), ఉస్మానాబాద్ (మహారాష్ట్ర), వరంగల్, నల్గొండ, మెదక్, మహబూబ్‌నగర్ (తెలంగాణ) జిల్లాలందలి పలుప్రాంతాలందు కొన్ని లక్షల రూపాయలు దోచారట ఈముఠా పరారీలోయున్న భిషన్ సింగ్ నాయకత్వంలో పనిచేసేదట.

ముఠాకు కావలసిన విషయాలన్నీ హంసాబాయితీసుకవచ్చేదని, విషయసేకరణానంతరం వీరిలో కొందరు గ్రామంలో రాత్రివేళ గీతాపాఠాలు బోధించేవారని, జనమంతా గీతాపాఠాల వినుసందర్భాన్ని కనిపెట్టి మిగతవారు దోపిడీలు చేసేవారని యీముఠా పనిచేయువిధానమును గూర్చి పోలీస్ తెలియజేసింది.

### ఇండియాకు చౌకధరకు రష్యా కిరసనాయిల్

బొంబాయి, నవంబర్ 7

ప్రభుత్వాధిపత్యంగల భారత చమురు సంఘమునకై శ్రేష్ఠమయిన రష్యా కిరసనాయిల్ మొదటి విభాగంతో 9,229 టన్నుల రష్యన్ టాంకర్ "మొలోడెస్నో" నల్లి సముద్ర రేవునుండి నేడిచటికి చేరినది. 10,784 టన్నుల శ్రేష్ఠమైన కిరసనాయిల్‌ను ప్రపంచమంతటికన్న చౌకధరకురష్యా భారతదేశమునకుఅందజేసింది. నూనె వెల భారత నాణాలలో చెల్లింపబడును. భారత నూనె సంఘమునకు, రష్యా ఎగుమతి సంస్థకు యీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం 11,390 టన్నుల డిజల్ (గ్యాస్)నూనె ఆగస్టు 17 న భారత దేశం చేరింది. ఇపుడు వచ్చినది రెండవది.

ప్లానింగ్ మంత్రి శ్రీ పి రంగారెడ్డి 6 వ తేదీన వటన్‌చెరు పంచాయత్‌సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగించారు.

### ఇండియా-చైనా సరిహద్దు వివాదం తుదిచర్చలు మొదలు

రంగూన్, నవంబరు 7

వివాదాస్పదముగా తయారైన ఇండియా, చైనా దేశాల సరిహద్దులకు సంబంధించిన వివిధ డాక్యుమెంట్లు, చిత్రపటాల్ని పరిశీలించే నిమిత్తము ఉభయ ప్రభుత్వాల అధికారుల బృందాల సరిహద్దు చర్చల సమావేశము ఈవేళ ఇక్కడ ప్రారంభమైంది.

బర్మా విదేశాంగశాఖ అతిథి గృహములో ప్రారంభమైన యీ సమావేశాలు రోజూ జరుగుతాయి, అయితే ఎప్పుడు ముగుస్తాయో తెలియదు.

ఉభయ దేశాలూ సరిహద్దు వివాదముపై చర్చలు జరుపడము యిది మూడో పర్యాయము. ఈ చర్చల అనంతరము ఉభయ బృందాలూ తమ తమ ప్రభుత్వాలకు నివేదికలు అందజేస్తాయి. ఇంతకుముందు చర్చలు పెకింగ్‌లోను ఢిల్లీలోను సాగిన విషయము పాఠకు లెరిగినదే.

ఉభయ బృందాల ఒప్పందం ప్రకారము వారి చర్చల వివరాలేవీ ప్రతికల వారికి తెలుపబడవు. ఒప్పుదల మీద చర్చల అనంతరం ఒక ప్రకటన వెలువడ వచ్చునట.

### అస్సాం కొండజిల్లాలకై ప్రత్యేక రాష్ట్రం

కరీంగంజ్, నవం 7

ఇక్కడికి 189 మైళ్ళ దూరములో గల మిజోజిల్లాలోని ఐజల్‌లో ఈనెల 2,3 తేదీలలో జరిగిన కొండ తెగల ప్రజల అఖిలపక్ష సదస్సు కొండ జిల్లాలకై ప్రత్యేక రాష్ట్ర ప్రతిపాదనను బలపరచినది.

### శాంతికి భంగంకలిగితే ఎదురుదెబ్బతీస్తాం

దానినుండి సామ్రాజ్యవాదులు తట్టుకోవడం కష్టమని సోవియట్ రక్షణ మంత్రి హెచ్చరిక

మాస్కో, నవం 7

శాంతికిభంగం కలిగితే సోవియట్ దళాలు సామ్రాజ్యవాదులకు తీవ్రమైన ఎదురుదెబ్బ కొట్టగలవనీ, దానినుండివారుతట్టుకోలేరనీ రష్యా రక్షణమంత్రి మార్షల్ మలినోవిస్కీ నేడు హెచ్చరించారు.

అక్టోబర్ విప్లవం సందర్భంగా ఏర్పాటు చేయబడిన వార్షికోత్సవ పెరేడ్ సందర్భంగా ప్రసంగిస్తూ సోవియట్ ప్రజలకు శాంతి కావాలనీ, గత నెలలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో కృశ్చేవ్ పాల్గొనడం యీ విషయాన్ని స్పష్టం చేస్తుందనీ అన్నారు. అంతర్జాతీయ శాంతి భద్రతలకు తాము నిరంతర కృషి చేస్తున్నామన్నారు.

సోవియట్ శాంతివిధానంలో అమెరికా నాయకత్వాన పనిచేసే సామ్రాజ్యవాద శక్తుల దురాక్రమణ చర్యల్ని తీవ్రంగా ప్రతిఘటించడం ముఖ్యమైనదని ఆయనన్నారు.

"ప్రస్తుతం ఆయుధాలు, యుద్ధ సామగ్రికి సంబంధించినంత వరకూ మా సైన్యం, నౌకాదళం మా ప్రాంతాల్ని పరిరక్షించ కల్గినంత బలంగా ఉన్నవి" అని ఆయనన్నారు.

ఈ పెరేడ్ సందర్భంలో అనేక రాకెట్లు ప్రదర్శించబడినవి.

### న్యూయార్కునుండి బొంబాయికి తక్కువ వ్యవధి ప్రయాణం

7800 మైళ్ళు 15 గంటల 45 నిమిషాల్లో

న్యూయార్క్, నవంబరు 7

అమెరికా - ఇండియాల మధ్య ట్రాన్సువరల్డు ఎయిర్వేస్ సంస్థ మంగళవారము (నవంబరు 1) నాడు ప్రారంభించిన కొత్త సూపర్ జెట్ విమానాల రాకతో న్యూయార్కు నుంచి బొంబాయికి అతి తక్కువ వ్యవధిలో చేరేఅవకాశము ఏర్పడింది దీనితో ఈకొత్త ఆధునిక విమానాలు వెళ్ళే అమెరికా వెలుపలి నగరాల సంఖ్య 10 అయింది.

ఈ మార్గములో ఈ విమానము రోమ్‌ధారాన్‌లవద్ద ఆగుతుంది. న్యూయార్కు ఐడిల్ వైల్డు విమానాశ్రయములో సంగళవారము ఉదయము 5 గంటలకు బయలుదేరి ఈ విమానము 15 గంటల 45 నిమిషాలలో 7,800 మైళ్ళు ప్రయాణముచేసి బుధవారము ఉదయము 9-00 గంటలకి బొంబాయిలో దిగింది.

తిరిగి బొంబాయిలో గురువారం ఉదయము 11 గంటలకు బయలుదేరి ధారాన్, రోమ్, ప్యారిస్‌లలో ఆగుతూ అదేరోజు రాత్రి 10-15 గంటలకు న్యూయార్కు చేరింది.

### గంజాయి, భంగులపై నిషేధం

కేంద్ర మద్యనిషేధ సంఘముచే పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 7

ఈనెల 12 వ తేదీన ఢిల్లీలో జరిగే కేంద్ర మద్యనిషేధసంఘం తొలిసమావేశంలో, దేశవ్యాప్తంగా గంజాయి భంగులను నిషేధించే విషయం పరిశీలించ బడుతుంది

వివిధ రాష్ట్రాలలో మద్యనిషేధ పథకం సాధించిన ప్రగతిని సమీక్షించి, ఇందుకు సంబంధించిన కార్యకలాపాలను సమన్వయపరిచేందుకు యీసంఘం నియమించబడింది ఇందులో 44 మంది సభ్యులున్నారు. దేశీయాంగమంత్రిత్వశాఖ స్టేటు మంత్రి, శ్రీ బి. ఎన్. దాతార్ యీసంఘానికి అధ్యక్షులు

మద్యనిషేధంలేని ప్రాంతాలనుంచి మద్యనిషేధం అమలులోవున్న పొరుగు ప్రాంతాలకు మద్యాలు రవాణా కాకుండా నివారించేందుకుతీసుకోదగు చర్యలనూ ఇందుకు సంబంధించి అంతర్రాష్ట్రీయ సహకారం సాధించే విషయాన్ని యీసంఘం పరిశీలిస్తుంది.

అఖిలభారత ప్రాతిపదికపై మద్యనిషేధం ప్రవేశపెట్టేందుకు అమలు జరుపదగు కనీస కార్యక్రమాన్ని యీ సంఘం రూపొందిస్తుంది.

మద్యనిషేధం ప్రవేశ పెట్టడం వల్ల జీవనోపాధి పోయిన వారికి తిరిగి ఉపాధి కల్పించేందుకు మార్గాలను గురించి కూడా యీసమావేశం చర్చిస్తుంది.

## రాష్ట్రస్థాయిలో అభివృద్ధి కౌన్సిళ్లు

ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన రాష్ట్రస్థానిక స్వపరిపాలనా మంత్రుల సమావేశంలో పరిశీలన

హైద్రాబాద్, నవం 7

రాష్ట్రప్లానింగ్ స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ విలేఖర్లతో ముచ్చటిస్తూ నవంబర్ 8నుండి 11వరకూ బెంగుళూరులో జరిగే స్థానిక స్వపరిపాలనా మంత్రుల సమావేశం (1) గ్రామసభలు, పంచాయితీ కార్యకలాపాలలో ప్రజల పాత్ర (2) రాష్ట్ర ఎగువసభలలో పంచాయితీలు, పంచాయితీసమితులు, జిల్లాపరిషత్తులకు ప్రాతినిధ్యయివ్వడం, (3) గ్రామఉత్పత్తి కార్యక్రమంలో పంచాయితీలు, పంచాయితీసమితుల పాత్ర అనే మూడంశాల్ని ముఖ్యంగా పరిశీలిస్తుందన్నారు.

ప్రజాస్వామ్య పరిపాలనా వికేంద్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టడంతో యీఅంశాల ప్రాధాన్యం ఎక్కువైనదని శ్రీ రంగారెడ్డి అన్నారు.

జాతీయాభివృద్ధి కౌన్సిల్ వంటి అభివృద్ధికౌన్సిల్స్‌ను ప్రతిరాష్ట్రంలో నెలకొల్పాలనే ప్రతిపాదన కూడ చర్చకు వస్తుంది. రాష్ట్ర అభివృద్ధి కౌన్సిల్‌లో జిల్లాపరిషత్తు అధ్యక్షులకు సభ్యత్వమివ్వాలని సంకల్పించబడుతున్నది.

ఆసమావేశంలో శ్రీ రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్‌కుప్రాతినిధ్యంవహిస్తారు.

రాష్ట్ర పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నవంబరు 8 వతేదీ రాత్రి బైలుదేరి కర్నూలు వెడతారు. అక్కడి నుంచి బనగానపల్లి, రామభద్రునిపల్లి రిజర్వాయరు స్థలం, సంధ్యాల మొదలైన ప్రదేశాలకు వెళ్ళి నవంబరు11వ తేదీ ఉదయం హైద్రాబాద్‌కు తిరిగి వస్తారు. మళ్ళీ ఆయన ఆసాయంత్రమే విమానంలో బైలుదేరి కేంద్ర వరద నివారణ సంఘం సమావేశంలో పాల్గొనడానికిగాను ఢిల్లీవెడతారు. నవంబర్ 18వతేదీ ఉదయం విమానంలో హైద్రాబాదుకు చేరుకుంటారు

### బాపూజీ డ్రామాఅసోసియేషన్

హైద్రాబాద్, నవంబర్ 7

శ్రీ నారాయణగారిట్లు వ్రాయుచున్నారు.

మీ పత్రికలో 1-11-1960 నాడు బాపూజీ డ్రామాఅసోసియేషన్ ఎన్నికలు పక్షపాతవార్త తప్పుగా ఇవ్వబడెను. వార్తకు మాబాపూజీ డ్రామా అసోసియేషన్ తరఫునుంచి ఏమీ సంబంధము లేదు. 29-10-1960 నాడు ఎన్నికలు అయినట్టుగా 1-11-1960 నాటి వార్తలో తెలిపారు.

కొత్తగా ఎన్నుకోబడినకార్యకర్తల పేర్లు:-

సి. నారాయణగారు అధ్యక్షులు, ఎన్.వి. నరసింహంగారుఉపాధ్యక్షులు, వి నారాయణగారు కార్యదర్శి.

### శ్రీ దామోదర రెడ్డిగారి మృతికి సంతాపము

తొర్రూరు, నవంబర్ 7

మానుకోట తాలూకా కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ ఆర్. దామోదర్ రెడ్డిగారి అకాల మరణవార్త తెలియగానే ఈ మండల కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము మరియు గ్రామ పంచాయతీ సభ్యులు, తదితర కాంగ్రెస్ కార్యకర్తలంతా పంచాయతీ కార్యాలయమందు సమావేశమై కీర్తిశేషులైన వారి అకాలమృతికి సంతాపమును వెలిబుచ్చిరి. పలువురు వారి వ్యవహార దక్షతను కొనియాడిరి. తాలూకా కాంగ్రెసు వ్యవహారములకు తీరనిలోటు యేర్పడినదని నుడివిరి. విచారకు శ్రీ రెడ్డిగారి ఆత్మకు శాంతి, వారికుటుంబమునకు ధైర్యము ప్రసాదింప భగవంతుని ప్రార్థించిరి.

### అంగారా నదిపై బ్రహ్మాండమైన జలవిద్యుత్ కేంద్రం

ఇర్కుటుస్క్, నవం 7

సైబీరియాలోని అంగారా నదిపై ఉన్న ఇలిమ్ జలవిద్యుత్ కేంద్ర నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయాయి.

తైగానది ఇలిమ్ అంగారా నదిలో కలిసేచోట, యీ 4,500,000 కిలోవాట్ల విద్యుత్ కేంద్రం నిర్మించబడుతుంది. (విదేశాలలోని జల విద్యుత్ కేంద్రాలన్నిటిలోకి అమెరికాలోగల గ్రాండ్ కౌలీ విద్యుత్ కేంద్రంపెద్దది. దాని కెపాసిటీ సుమారు 2,000,000 కి.వా. కాబట్టి ఇది దానికంటెకూడా పెద్దదవుతుంది). ఈ విద్యుత్ కేంద్రం నిర్మించబడే స్థలంలో నదివెడల్పు 800 మీటర్లు మాత్రమే, నదిలో అడుగున రాతినేల వున్నందువల్ల అది యీ ప్రాజక్టు గట్టిపునాదిగా వుంటుంది.

ఈ విద్యుత్ కేంద్రానికి ప్రపంచ మంతటిలోకి పెద్ద విద్యుత్ వుత్పాదక యంత్రాలు, ఒక్కొక్కటి 5-6 లక్షల కిలోవాట్ల శక్తిగలవి అమర్చబడతాయి. వీటిని మాస్కో ఇంజినీర్లు డిజైన్ చేశారు. ఒక కిలోవాట్‌గంట విద్యుత్‌శక్తికి వుత్పత్తిఖర్చు 0.4 కోపెక్కులు పడుతుంది.

దీని నిర్మాణానికి నాలుగైదేళ్ళు పడుతుంది. ఇది వుత్పత్తి చేసే విద్యుచ్ఛక్తి, పరిశ్రమల ముఖ్యంగా వాన్ ఫెర్రస్ లోహపరిశ్రమల అభివృద్ధికి వుపయోగించబడుతుంది. ఈ విద్యుచ్ఛక్తి సరఫరాద్వారా అల్యూమినియమ్ వుత్పత్తి ఖర్చు సగటు ఉత్పత్తి ఖర్చుకంటె సగానికి సగం తగ్గుతుందని అంచనా.

ఇది అంగారా నదిపై నిర్మించబడే విద్యుత్ కేంద్రాల వరసలో మూడవది. ఈ సైబీరియన్ నదిపై ఇర్కుటుస్క్ జలవిద్యుత్ కేంద్రం అప్పుడే నిర్మించబడింది, బ్రాట్‌స్క్ జల విద్యుత్ కేంద్రం యిప్పుడు నిర్మాణములో వుంది. తక్కినవి నిర్మించబడతాయి. వీటి మొత్తం కెపాసిటీ 10,000,000 కి.వా. లకు మించుతుంది; ఏడాదికి వీటి సగటు వుత్పత్తి 68,000,000,000 కి. గంటలు.

### డెయినేజి వర్కర్ల నాయకుని అరెస్టు

హైద్రాబాద్, నవం 7

డెయినేజి ఉద్యోగులయూనియన్ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ బుచ్చయ్యను పోలీసులు ఆత్మహత్యా ప్రయత్నము నేరంక్రింద అరెస్టు చేసి ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. శ్రీ బుచ్చయ్య వర్కర్ల డిమాండ్లు ఆధారంగా అక్టోబరు 29నుండి నిరాహారదీక్షచేపూనారు. వర్కర్లు మేయర్ శ్రీ దుసాజ్‌ను కూడా కలిసి తమ డిమాండ్లు తెలిపినారు.

### సెంట్రల్ రైల్వే నోటీసు

1960, నవంబరు 10 వ తేదీ లగాయతు 587 డౌన్/588 అప్ మరియు 539 డౌన్/570 అప్ కర్నూల్ టౌన్- ద్రోణాచలం ప్యాసింజరు రైళ్ళు సవరింపబడిన సమయాల ప్రకారము కర్నూలు టౌన్- ద్రోణాచలం స్టేషన్లమధ్య నడుస్తాయి ఆ స్టేషన్లలో యీ సమయాల మార్పు ప్రకటించి ఉంచబడింది.

సౌదీ అరేబియా పత్రికా ప్రతినిధివర్గం 7వ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియాన్ని సందర్శించింది, టోకియో హోజంగి దేవాలయ ప్రధానార్చకుడు కూడా చిత్రంలో ఉన్నారు.

### సౌదీ అరేబియా పత్రికా ప్రతినిధివర్గం

అరబిక్, పర్షియన్ సాంస్కృతిక సంస్థల సందర్శన

హైద్రాబాద్, నవం 7

సౌదీఅరేబియా పత్రికా ప్రతినిధి వర్గము యీవాళ సయ్యద్-ఉల్-మదరిసా నూ, దరిత్-ఉలే-మారిఫ్‌నూ సందర్శించారు. సయ్యద్-ఉల్-మదరిసాలో స్త్రీలకు అరబిక్ భాష నేర్పుతారు. దరిత్-ఉల్-మరిఫ్‌లో ముద్రణాలయంపట్ల, ఆసంస్థ వెలువరించిన పత్రికరణలపట్ల ఆసక్తి చూపారు. ఆ తరువాత, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని, అక్కడి గ్రంథాలయాన్ని చూశారు. పర్షియన్, అరబిక్ శాఖల అధిపతులను కలుసుకున్నారు. ఆతరువాత, వారు ప్రసిద్ధిగాంచిన సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించారు. రిట్జు హోటలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థికశాఖ కార్యదర్శితో కలిసి వారు భోజనం చేశారు.

సాయంత్రం హైద్రాబాదులోని భారత-అరబిక్ సంఘంపాటిలరేబియా పత్రికా ప్రతినిధివర్గం గౌరవార్థం విందుచేసింది.

ఈసాయంత్రమే వారు విమానంలో బొంబాయి వెళ్ళారు. అక్కడనుంచి స్వదేశానికి వెడతారు.

### విజయవాడ మునిసిపాలిటీ

1959 లో రద్దు చేయడానికి నిర్ణయం తీసుకోబడిన పరిస్థితులు

హైద్రాబాద్, నవం 7

1959 లో రెండు సంవత్సరాల వరకు విజయవాడ మునిసిపాలిటీని రద్దుచేయడానికి దారితీసిన పరిస్థితులు ఆ కాలపు పరిపాలనా నివేదికలో వివరింపబడినవి. 1958-59 లో ఈ మున్సిపాలిటీ 78 సమావేశాలు జరిగాయి. అంతకు క్రితం జరిగిన సమావేశాలు 52. తగు వ్యవధిలేక ఇతర కారణాలవల్ల 1958-59 లో ఐదు సమావేశాలు వాయిదా వేయబడినవి. రెండుగ్రూపులలో మున్సిపాలిటీ విభజించబడిన కౌన్సిలర్లు పన్ను చెల్లించువారి సంఖ్యమాన్నిగూర్చి శ్రద్ధతీసుకోలేదట్టాయారు అందువల్ల ఇట్టిచర్య తీసుకోబడినది

## యువతీ యువకులు గురుతర బాధ్యతల్ని నిర్వహించాలి

అందుకై పట్టుదలతో ఉత్సాహంగాపనిచేయాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

భోపాల్, నవం 7

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రభుత్వ పోస్టుగ్రాడ్యుయేట్ హామీదియా కళాశాలలో సైన్సుబ్లాకుకు ప్రారంభోత్సవం చేస్తూ యువతీ యువకులు పెద్దపెద్ద పనుల్ని సాధించాలనే లక్ష్యాన్ని కలిగి, ఆలక్ష్యసాధనకై పట్టుదలతో కృషియాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త విషయాలనుగొనడం ద్వారా, విజ్ఞానశాస్త్రం, టెక్నాలజీ సాధించిన మార్పులలో యువకులు చురుగ్గా పాల్గొనాలని శ్రీ నెహ్రూ అన్నారు తడబడుతూ మారుతున్న యీ విశ్వవాత్మకయుగంలో యువజనులు పట్టుదల, ఉత్సాహం, ఆత్మ విశ్వాసంతో పనిచేయాలన్నారు. లేకుంటే పురోగమనం చెందకుండా వెనుకబడిపోతామన్నారు.

శాస్త్రం యథార్థాన్ని అన్వేషించడానికి ప్రజలకు తోడ్పడుతుంది దేశ ప్రయోజనాలదృష్ట్యా యువకులు ఈ అన్వేషణ కృషిలో పాల్గొనాలి.

ఏ యువకులైనా పరీక్షలో తప్పితే నిరాశపడ నవసరంలేదు. భూమిత్రవ్వి గాని మరేవిధమైన కాయకష్టం చేసి గాని జీవించాలి.

కాయకష్టాన్ని తేలికదృష్టితో చూడటం విచారకరమని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రపంచంలోని పురోగమించిన దేశాలలో కాయకష్టం చేసే ప్రజలు తమ పనిపట్ల సగర్వముగా ఉంటారు. ఎందుకంటే ఆ దేశాలలో వ్యక్తివిలువ మానవవ్యక్తికున్న విలువంటిదే.

స్త్రీలు దేశ పురోగమన కృషిలో సమర్థవంతమైన పాత్రను వహించగలరని శ్రీ నెహ్రూ అన్నారు. సమాజాభివృద్ధి స్త్రీలసహాయంతోనే సాధ్యమౌతుంది. వారు అసమర్థులుగాఉంటే దేశం ఎన్నటికీ పురోగమించలేదు.

యువజనులు స్వల్ప విషయాలపట్ల తమ సమయాన్ని వ్యర్థం చేయరాదని శ్రీ నెహ్రూ సలహా యిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న దేశ పునర్నిర్మాణ కృషికి శక్తి కొలదీ దోహదం చేయాలన్నారు.

శ్రీ నెహ్రూ నిన్న రెండు గంటల పాటు యిక్కడి భారీ విద్యుత్ పరికరాల ప్రాజక్టులోని వివిధ విభాగాల్ని సందర్శిస్తూ గడిపారు. నేటి ఉదయమే ఆయన విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

### ఏప్రిల్-ఆగస్టుల్లో భారత రైల్వేలకు 180.6 కోట్ల ఆదాయం

కలకత్తా, నవం 7

గత ఆగస్టుతో ముగిసిన ఐదు నెలల్లోను భారత రైల్వేలు 180.6 కోట్లు ఆర్జించాయి. అదే వ్యవధిలో గత సంవత్సరం ఆదాయం 171.14 కోట్లు మాత్రమే.

ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు లెక్కకట్టబడిన యీ ఆదాయంలో 56.93 కోట్లు ప్రయాణీకుల ద్వారా, 110.5 కోట్లు గుడ్సు రవాణాద్వారా లభించాయి.

ఈ సమీక్షా కాలంలోనే 883000 వ్యాగన్లు వాడబడ్డాయి. గత సంవత్సరం యీ సంఖ్య 874000 ఉంది. ఇందులో బ్రాడ్ గేజి వాగన్లు 248000, మీటర్ గేజి వాగన్లు 140000లు అని చెప్పబడింది కూడా. (సేఫెన్)

## స్వతంత్ర పార్టీకి అన్ని రాష్ట్రాలలో శాఖలు

[illegible]

గత 7 మాసాల [illegible] అఖిల భారత స్వతంత్రపార్టీ [illegible] వృద్ధి పొందిందంటే యిప్పుడు దేశమంతటి అన్ని రాష్ట్రాలలో శాఖలు నెలకొన్నాయనీ, [illegible] అఖండమైన స్వతంత్రవాదులు [illegible] లో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా అన్నారు. 1951లో స్థాపించిన అఖిల భారత కిసాన్ లోక్‌పార్టీ ఆంధ్ర, రాజస్థాన్, మధ్యభారతలలో ఎన్నికల సంబంధి [illegible] అఖిలభారత, వారణాసి సమావేశంలో కేంద్ర నిర్వాహక సంఘం కృషి [illegible] లోక్‌పార్టీ కాంగ్రెస్‌లో విలీనమైనట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల స్వతంత్ర పార్టీలో కాంగ్రెస్ అసంతృప్తులు మన్న వర్తకులు తమను మూగ పార్టీ నిర్వాణమువైపు పోతున్నదంటారు. కె. ఎల్. పి. పక్షంలందరు స్వతంత్ర పార్టీ పక్షంలుగా కేరాలని శ్రీ రంగా తమ ఉపన్యాసంలో చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పక్షనేత శ్రీ కె. చంద్రమౌళి ప్రతిపక్షాల వాక్యోపన్యాసాలు. శ్రీ సూర్య రాం గోపాలాచార్యులు, శ్రీ మసాని, నరి తర ప్రముఖ వాయకులు యీ సమావేశాల్లో పాల్గొన్నారు.

## రంజీట్రాఫీ పోటీలో బెంగ్లూర్ జట్టు

బెంగ్లూర్, నవంబరు 7

బెంగ్లూర్‌లో, నవంబరు 12 నుండి రక్షణమండల రాంజీట్రాఫీ క్రికెట్ పోటీలో హైద్రాబాదు జట్టుతో ఆడు బెంగ్లూర్ జట్టులో జి. కృష్ణారావు (కాప్టెన్), ఎస్. వెంకటేశ్ (వైస్ కాప్టెన్), ఎస్. వి. రంగరాజ్, ఎం. మార్యావారాయణ, రాజ్ గురుడు, పి. ఆర్. ఆళ్వారాన్, వి. సుబ్రహ్మణ్యం, ఎం. వసీంతంద్ర (వికెట్ కీపర్), కె. ఎస్. విశ్వనాథ్, పి. వైద్యనాథ్, రవీంద్ర గుప్తా ఉంటారు. పి. వి. శరద్వాల 12వ ఆటగాడుగా ఎన్నికలో పడినవారు.

## తూర్పు పాకిస్తాన్‌లో తుఫాను బీభత్సం

వందల కోట్లమేరకు నష్టం

ఢాకా, నవం 7

తూర్పు పాకిస్తాన్‌లోని కోస్తా ప్రాంతంలో తుఫాను ఉప్పెన వలన సంభవించిన నష్టం వందలకోట్ల రూపాయల మేరకు ఉంటుంది పాకిస్తాన్ హోంమంత్రి ఈ తుఫానుబాధిత ప్రాంతాల పర్యటించి వచ్చిన పిదట విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. వంటలు పూర్తిగా కొట్టివేసినవని వర్షపు తుఫాను ప్రస్తుతావసరాలను గమనించి వీలయినంత త్వరగా తోడ్పడ ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

## 'కృష్ణ సుదామాశ్రమం'

ఉజ్జయినిలో స్థాపించబడునని కాళిదాస్ ఉత్సవాలలో

ముఖ్యమంత్రి కట్టు వెల్లడి

ఉజ్జయిని, నవం 7

శ్రీకృష్ణుని గురువు సాందీపుని మహర్షి తన శిష్యులకు విద్య నేర్పిన కోటు ఉజ్జయినిలో "కృష్ణసుదామా" ఆశ్రమమును స్థాపించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాస్ నాథ్ కాట్జూ యిక్కడి తెలిపారు.

ఒకవారమునుండి జరుగుచున్న అఖిల భారత తృతీయ కాళిదాసు ఆయనస్మృత్యుత్సవాలను ముగిస్తూ దేశం నలుమూలల వివిధ భాగములనుండి వచ్చిన 500 నుండి 600 విద్యార్థులను ఆశ్రమంలో వసతులు కల్పించుట [illegible] రని వారికి సంస్కృతం విధిగా బోధించబడునని భారతీయుల [illegible] గ్రంథమైన [illegible] యీ విషయంలో స్థాపించబడు [illegible] సంఘ సభ్యులుగా నుండుచు [illegible] రాష్ట్ర ముఖ్యమంత్రులను [illegible] వారు [illegible] గారు.

ఉజ్జయిని ఉత్సవాలు [illegible] ప్రదానం [illegible] ముఖ్యమంత్రి [illegible] ఉజ్జయిని [illegible] మధ్యప్రదేశ్, [illegible] ప్రదేశ్, [illegible] ఆశ్రమ [illegible] ఆశ్రమ [illegible] ఉపన్యాసకులు [illegible] ఉపన్యాసకులు [illegible] ఆశ్రమ [illegible] ఆశ్రమ [illegible] ఆశ్రమ

**11-11-60**
**సా॥ 3-30 నుండి**
**విడుదల**
పీపుల్ పిక్చర్స్ సమర్పించు
# ఏర్ మెయిల్

తా: రంజన్, మాలిని, రాజన్ కపూర్ జ్యోతి (మద్రాస్ సిస్టర్స్) శశికల అండ్ మాల.
**యాకుత్ మహల్**
హైద్రాబాదు
**తాజ్ మహల్**
హైద్రాబాదు
—జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.
(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి
పొన్నలూరి బ్రదర్సువారి
# కాడెద్దులు ఎకరంనేల
**సాగర్ రాజేశ్వర్**
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి
నటరాజ ప్రొడక్షన్స్
# కాలాఆద్మి
ఆశోక్‌కుమార్, శ్యామ, రాజ్ మెహర, మినోముంతాజ్, జానీవాకర్.
**జమ్‌ఖుద్ మహల్** హైద్రాబాదు
**లిబర్టీ** హైద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. నేడు 2 ఆటలు: 6-30, 9-30.
(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

14 వ దిగ్విజయ సంయుక్త వారము!
అశ్వరాజ్ వారి * **దీపావళి** * (నరకాసురుని కథ)
**జగత్** సెలెక్టు జి. ఆర్. టాకీస్
హైద్రాబాద్ బొల్లారం హన్మకొండ
**తీరందాజ్** కరీంనగర్- **భారత్** మహబూబ్‌నగర్.
ఆటలు: 6-00 మరియు 9-30.
తర్వాత చిత్రం: ప్రభాత్: నిజామాబాద్ కృష్ణా: సూర్యాపేట
(Nima) పూదర్శన విడుదల.

12 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యం. వారి

# భట్టి విక్రమార్క
(తెలుగు)
**దీపక్ మహల్** హైద్రాబాద్. **అజంతా** సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥
రాజరాజేశ్వరి- వరంగల్
(Nima) అమర్ పిక్చర్స్ విడుదల.

ప్రేక్షకుల కోరిక పై 2 వ వారమునకు పొడిగించ నైనది
నేటి నుండి 10 వ తేదీ గురువారము వరకు
ప్రతిరోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక షో.
లలితా ఫిలిమ్స్
# చరణదాసి
దర్శకత్వం: టి. ప్రకాశరావు.
తా: నాగేశ్వర్రావు, అంజలి, రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, రమణారెడ్డి.
**కమల్**- చాదర్‌ఘాట్, ఫోన్: 5336.


## ఆకాశవాణి

### హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కిలోసై)
బుధవారం, నవంబర్ 9

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 డి. శేషగిరిరావు వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజము, 1-30 లయవిన్యాసం 1-50 తె-వా, 2-00 పన్నాలాల్ ఘోష్, 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-45 ఉన్నతపాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ఉర్దూనాటిక ఘజల్, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామసంగీతం 7-45 దుర్వూరి కవితా ప్రశస్తి ప్రసంగము డి. వెంకట్రావధాని, 7-55 ఆంగ్లంలో, 8-00 కీ॥ శే॥ ధర్మవరం కృష్ణమాచార్యులు ప్రహ్లాద నాటకము నుండి కొన్నిఘట్టాలు- నిర్వాణ: స్థానం నరసింహారావు, 8-30 ఆంగ్లములో, 8-45 జవిద్ లతీఫీ: సితార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లములో, 9-59 సుగమ్ సంగీత్, 10-00 జవిద్ లతీఫీ: సితార్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

### హాయిదరాబాద్-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, 2-20 డి. శేషగిరిరావు: వయొలిన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### విజయవాడ
357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని (హైద్రాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజము (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 ఎం.ఎల్. వి.ఎస్. మహాలక్ష్మి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: ఎ.కె.సి. నటరాజన్, 3.45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-40 విరామ సంగీతం, 7-45 ఇప్పూరి రామిరెడ్డి కవితా ప్రశస్తి ప్రసంగము (హైద్రాబాద్ నుండి రిలే), 7-55 విరామ సంగీతం, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-30 వాద్య సంగీతం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు కర్ణాటక, హిందూస్థానీ సంగీతముల భేద-సాదృశ్యములను వివరించు కార్యక్రమము- నిర్వహణ, సమర్పణ: ఎస్. కృష్ణస్వామి, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: రావు బాల సరస్వతీ దేవి, 9-30 ఢిల్లీ నుండి రిలే), 9-50 ఎం ఎల్.వి.ఎస్. మహాలక్ష్మి, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

---

### ఐక్యరాజ్య సమితి కార్యదర్శి రహస్య సమావేశం

యునైటెడ్ నేషన్స్, నవంబరు7

కాంగో పార్లమెంటు సమావేశము జరుపుటకు ఉన్న ఆటంకములను తొలగించుటయే ఐక్యరాజ్య సమితి ప్రస్తుత ఉద్దేశ్యము అందోకటని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి సలహా సంఘ రహస్య సమావేశానంతరం పరిశీలకులనుమానిస్తున్నారు. 3 గంటలపాటు జరిగిన ఈసమావేశంలోకి ఎవరూ అనుమతింప బడలేదు. అధికారరీత్యా యే ప్రకటన లేనప్పటికి పై విషయమే చర్చించ బడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాల్ తర్వాత ప్రశ్నోత్తర్వులిస్తూ బెల్జియం చర్యలను ఖండించారు. కాంగో ఆస్థుడు కసావుబు, సైన్యాధికారి మొబుటు, బెల్జియం, యునైటెడ్ స్టేట్సుచే శ్రీ దయాల్ నివేదిక మిక్కిలి విమర్శింప బడినది.

సావిత్రి, జెమినిగణేశన్ నటించిన "మావూరి అమ్మాయి" లో ఒకదృశ్యం.

## ఆంధ్రప్రదేశ్ లో
# పంచాయతీ రాజ్యప్రథమ వార్షికోత్సవాలు

### అప్పాజిపల్లె

నాగర్‌కర్నూలు బ్లాకుకు చెందిన అప్పాజిపల్లె గ్రామములో పంచాయతీ రాజ్య వార్షికోత్సవము వైభవముగా జరుపబడినది.

ప్రభాతఫేరీ సందర్భముగ సూర్యోదయాత్పూర్వము గ్రామ పంచాయతీ వారు యువక మండలి, విద్యాకమిటీ సహకార సంఘము, బడివిద్యార్థులతో బాటు గ్రామస్థుల యుక్తముగా రఘుపతిరాఘవ రాజారాంఅను పారిశ్వనాగీతముతో భజనలుచేస్తూ గ్రామపు సందు సందుల్లో ఊరేగింపు జరిపిరి.

మధ్యాహ్నము పన్నెండు గంటల నుండి గ్రామములో పరిశుభ్రత చేయబడెను బ్లాకునుండి గ్రాంటుబొందిన రెండు మైళ్ల బ్రాంచిరోడ్డునిర్మాణమై పంచాయతీ సభ్యుడైన శ్రీ పెదకాటమయ్యగారిచే ప్రారంభోత్సవము జరిగెను. రోడ్డు నిర్మాణములో శ్రమదానమై గ్రామస్తులంతా పాల్గొనిరి.

సాయంత్రము 4-30 గంటలకు గ్రామ యువకులలో, పాఠశాల విద్యార్థులలో ఆటలు, పాటలు, పద్యములు, పరుగులు మున్నగు పోటీలు నిర్వహించబడి బహుమానములుపంచబడెను మీద విద్యార్థులకు (బాలబాలికలు) బట్టలు, వలకలు, పుస్తకములు, కాపీలు ఇవ్వబడెను.

రాత్రి 8 గంటలనుండి ఆకుపూజ (కార్తీకము), కోలాటము వినోద కార్యక్రమముగా జరుపబడెను.

### తొర్రూరు

ఒకటవ నవంబరు తేదీన ఈ గ్రామ పంచాయతి ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ పంచాయతి రాజ్యప్రథమ వార్షికోత్సవము వైభవంగా జరుపబడెను-స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, బాలురుతదితర గ్రామోద్యోగులు, పురప్రముఖులంతా కలిసి పంచాయతి కార్యాలయము ముందు జాతీయజండా ప్రతిష్ఠించి ఊరేగింపుగా బయలుదేరి జాతీయ గీతాలాపనలతో, పంచాయతి రాజ్య జయ-జయ నినాదములతో పూజ్యబాపూజీ, పండిత్ నెహ్రూగారి విగ్రహముల వద్దకి వెళ్ళి చక్కగా అలంకరింపబడిన వేదిక యందు యథోచితపూజ లొనర్చిన పిదప మిఠాయిపంచి పెట్టబడెను- తదుపరి ఊరేగింపు పాఠశాలావరణయందు సమావేశమై పిదప పలువురు పంచాయతీ రాజ్యవిధులు, అధికారవికేంద్రీకరణము జిల్లాపరిషత్‌లు, పంచాయతీ సమితి, గ్రామ పంచాయత్‌ల గురించి మాట్లాడిరి- మహాత్ముని ఆశయాలలో ముఖ్యమయిన పంచాయతీ రాజ్య స్థాపన ప్రథమంగా ఆంధ్ర ప్రదేశ్ లో నెరవేరుట మనమంతా గర్వించదగిన విషయమని ఉపన్యసించిరి- పిదప స్థానిక ఉన్నతపాఠశాలకు గల భవనములకొరతలో శ్రీ బి. గౌరయ్యగారు విరాళముగా కట్టించుచున్నగదిగాక మిగతా మూడుగదులు పూర్తి చేయుటకు పురప్రముఖులంతా శపథముచేసిరి- సాయంత్రము బాలుర ఆటలపోటీలు జరిపి బహుమానములు పంచిపెట్టబడెను-

### కొత్తగట్టు సింగారం

1-11-1960 రోజున ప్రథమ పంచాయతీరాజ్య వార్షికోత్సవము ఉదయం 6-30 గంటలకు పాఠశాల విద్యార్థుల, పౌరుల ప్రార్థన, ఊరేగింపులతో ప్రారంభింప బడినది-పి-డబ్ల్యు డి- రోడ్డునుండి సింగారం గ్రామమునకు అప్రోచురోడ్డు "శ్రమదానము" చే ప్రారంభింప బడినది- గ్రామ పంచాయతీ అధ్యక్షులు, సభ్యులు, పటేలు పట్వారీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామప్రజలు దాదాపు 150 మందివరకు కలిసి ఈ శ్రమదానములో పాల్గొనిరి- శ్రీయుతులు కె-లక్ష్మీనారాయణ, కె- వైకుంఠం గారలు రోడ్డు శంకుస్థాపన చేసిరి- మధ్యాహ్నము విద్యార్థులకు, యువకులకు ఆటలపోటీలు జరుపబడినవి- సాయంత్రం శ్రీ కె-లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగెను- శ్రీ జి- తిరుపతిరెడ్డిగారు ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిరి- శ్రీయుతులు పి-చంద్రమౌళి, ప్ర. ఉ-వి- వెంకటయ్య స- ఉ- వీరభద్రరావు పట్వారిగారలు పంచాయతీ రాజ్యస్థాపన అవశ్యము, ఉపయోగములు, మరియు "శ్రమదాన" ప్రాముఖ్యమునుగూర్చి వివరించిరి- రాత్రి విద్యార్థులచే "పంచాయతీ రాజ్యము" "విద్యార్థి" మొదలగు బుర్రకథలు, మరియు చాలమంది యువకులు ప్రబోధగీతములు, పద్యములు చక్కగా చదివిరి.

### పెంజర్ల

పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భమున కార్యక్రమములు మహావైభవముతో జరుపబడినవి. ఊరేగింపు, మిఠాయి పంచిరి. శ్రమదానము, చేదబావి శంకుస్థాపన పాఠశాలనుండి గ్రామచావిడివరకు రోడ్డు వేయు కార్యారంభము చేయుటగల పారిశుద్ధ్యమునందు నిమగ్నులగుట జరిగినది.

### ఇంద్రకల్

గ్రామ పంచాయతీ బోర్డు వారు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సహకార సంఘము వారుకలసి ఈకార్యక్రమమునుజరిపిరి ప్రాతఃకాలము 8 గంటలకుప్రభాతఫేరీ విద్యార్థుల యుక్తముగా చేయబడెను. తదనంతరము 11 గంటలకు గ్రామగ్రంథాలయ భవన నిర్మాణమునకు శంకుస్థాపన శ్రీరామచంద్రారెడ్డి గారి కరకమలములచేత చేయబడెను.

మధ్యాహ్నము 3 గంటల నుండి సాయంకాలము 6 గంటలవరకు వివిధమైన విద్యార్థుల ఆటలపోటీలు గ్రామీణుల ఎదుట జరుపబడెను. శ్రీ ఎం. నరసింహారావు అధ్యక్షత. శ్రీ డి. రామచంద్రారెడ్డి సర్‌పంచ్‌గారి అవరణలో గెలుపొందిన విద్యార్థులకు, గ్రామీణులకు ఈ ఉత్సవములో పాల్గొని గెలుపొందిన యశ్మతాపురముపిద్యార్థి, ఉపాధ్యాయులబృందమునకుబహుమానములుపంచబడెను

శ్రీయుత తిమ్మలరెడ్డి. ఎన్. శంకరయ్య, ఎం. తిమ్మప్ప మొదలగు కార్యకర్తలు పాల్గొని ఈ ఉత్సవమును విజయవంతముగా జరిపిరి.

### చౌటుప్పల

అధికార వికేంద్రీకరణ వార్షికోత్సవ సందర్భములో 1-11-60 న చౌటుప్పల, గుండ్రాంపల్లి, సిరిపురం లందు పాఠశాల భవనములకు ఏపూరు, పెదకాపర్తిలయందు బావులకు, లింగోజిగూడ యందు రోడ్డుకు, ఆరెగూడెంనందుఏకోపాధ్యాయ పాఠశాలల ప్రారంభోత్సవము శ్రీ గుమ్మి అనంతరెడ్డి పంచాయతీ సమితి అధ్యక్షులు చేసిరి. సమితి అధ్యక్షులు అధికార వికేంద్రీకరణ ప్రణాళికలగూర్చి శ్రీ కె జగన్నాధరావు, బి.డి.ఓ. గారు అభివృద్ధి కార్యక్రమముల గూర్చి మాట్లాడిరి. ఏపూరు, గోకారంలందు ఆటల పోటీలు జరిగెను. 30 గ్రామ పంచాయతీలలో ఈ ఉత్సవములు దిగ్విజయముగా జరిగినవి. సభలలో పిల్లలకు మిఠాయి పంచబడెను.

### గున్‌గల్

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవము విజయవంతముగా జరిపి, సర్‌పంచ్‌గారు జండావందనము గావించిరి. పాఠశాల భవన నిర్మాణము, రెండు మంచి నీరు బావులు ప్రారంభము చేయుచు శ్రమదానము చేయబడెను. ఆటల పోటీలు జరుపబడెను. శ్రీయుతులు బి. యాదగిరి రెడ్డి, టి. మోహన్ రెడ్డి, పాపయ్య, అనంతరెడ్డిగారలు వి.ఎల్.డబ్ల్యు. గారలు ఉపన్యసించిరి. ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతా వందనములుచెప్పుచు త్వరలో నూతన పాఠశాల భవనము పూర్తిచేయగలరని గ్రామస్థులతో విన్నవించిరి.

### పట్టంచెర్వు

నవంబరు 1వ తేదీన నటన్ చెర్వునకు సమీపమునగల కర్దనూరు గ్రామములో ప్రభాత్‌ఫేరి జరిగి వీధిలో గ్రామస్తులు ఉపాధ్యాయులు బడిపిల్లలు వీధివీధిన అలంకరించ బడిన స్థలములన్నియు గేయములు పాడుకొంటూ తిరిగి 8-12 గంటలకు శ్రమదానము జరిగినది- దీనిలో సర్‌పంచ్ శ్రీ ఘణపురంనరసింహారెడ్డిగారువి-ఎల్-డబ్ల్యు అనంతరెడ్డి, మధుసూదన్ రావు గ్రామాధికారి శ్రీ కిష్టారెడ్డి, శ్రీ బి-రాములు గ్రామప్రజలు వేలాదిగ్రామ చెరువునకు కాల్వను త్రవ్వించినారు- 8-6న్నర గంటలవరకు బడివిద్యార్థులకేగాక గ్రామజనులకు గూడ ఆటల పోటీలు జరిపిరి- 7-8 గంటలవరకు పంచాయతీలపై ఉపన్యాసములు గావించబడెను.

### చిట్యాల

చిట్యాల గ్రామములో ఉదయము 6గం॥ ప్రభాతఫేరి, జరిగి 8గంటలకు శ్రీ బి. పుల్లారెడ్డిగారిచే పతాకారోహణం చేయబడినది. పిల్లలకు మిఠాయి పంచబడినది. విద్యార్థులు కొన్ని వీధులు బాగుపరచిరి. సాయంత్రము బహిరంగసభ జరుపబడెను. గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించిరి. శ్రీ బి. కిష్టారెడ్డి, శ్రీ యెల్లయ్యగార్లు ప్రసంగించిరి. బీద విద్యార్థులకు పంచాయతీ తరపున వస్త్రములు పంచబడినవి రాత్రికి బుర్రకథతో ఉత్సవము సమాప్తమైనది.

### ఆముదుబాకుల

వనపర్తితాలూకాలోచేరిన ఆముదుబాకుల గ్రామ కేంద్ర ప్రాథమికపాఠశాలలో ఉదయముప్రభాతఫేరి, జండావందనము జరిగినవి- ఉపాధ్యాయులగు పి- నారాయణగౌడుగారుఆంధ్రప్రదేశ్ అవతరణనుగురించి పంచాయతీల పరిపాలనగూర్చి ఉపన్యసించిరి.

### చెన్నూరు

1-11-1960న శ్రీ బి- జగన్నాధరావుగారి అధ్యక్షతనపంచాయతీ దినోత్సవము జయప్రదముగా జరిగినది శ్రీరహిమాన్ షరీఫ్ యీ కార్యక్రమమునకు కార్యదర్శిగా పనిచేసిరి.

---

### నేపాలులో పోలీసుల మధ్య జరిగిన అల్లర్లు

ఖాట్మాండు, నవం 7

అక్టోబర్ 26నజరిగిన గూర్ఖాల సంఘటనపై విచారణ జరపడానికి నేపాల్ పరిశుత్వ న్యాయవిచారణ సంఘాన్ని ఏర్పరచినది.

## విజయవాడ సిమెంటు కార్మికులకు బోనసు

### ఇవ్వాలని పారిశ్రామిక న్యాయస్థానం తీర్పు

హైద్రాబాద్, నవం 7

విజయవాడ ఆంధ్ర సిమెంటు కంపెని యజమానులు పనివారల మధ్య ఉత్పన్నమయిన వివాదంలో హైద్రాబాద్ పారిశ్రామిక న్యాయస్థానం చైర్‌మెన్ డాక్టర్ మీర్ సయాదత్ అలిఖాన్ తీర్పుయిస్తూ 1958 సంవత్సరానికి పనివారలు బోనసు కోరడము న్యాయమేనని మేనేజిమెంటు ఒకనెల ప్రాతిపదికవేతనం బోనసుగా ఇవ్వాలని తీర్పుయిచ్చారు.

### సైకిల్ దొంగ పట్టుబడి

హైద్రాబాద్, నవం 7

సుల్తానుబజార్ లోని మహిళాకళాశాలలో రెండునెలల క్రితం సైకిల్ దొంగలింప బడగా నగర పోలీసు కైమ్స్ బ్రాంచివారు అశోక్ తీసి చంద్రశేఖర్ అనునాతని అరెస్టుచేశారు. సైకిల్ ఈతనివద్ద దొరికినది. రెయిన్‌బజార్ లో పోయిన సైకిల్ గూర్చిగూడా పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.


సెంట్రల్ రైల్వే
## టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారిచే 7-12-1960 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సా॥ 3-0 గం. తెరువబడును.

| వరుస నెం. | పని వివరములు. | టెండర్ నెం. | డిపాజిట్ మైకం. |
|---|---|---|---|
| 1. | లాలాగూడ టైప్ II 42 యూనిట్లు మరియు టైప్ III 4 యూనిట్ల M/S క్వార్టర్లకు విద్యుత్ ఏర్పాట్లు. | SC/WW/134 W/22/2/186/II. | రు. 690/- |
| 2. | సికింద్రాబాద్-టైప్ I మల్టీ స్టోరేడ్ 93 యూనిట్లు (82 యూనిట్లవి 3 బ్లాకులు) క్వార్టర్లకు విద్యుత్ ఏర్పాట్లు. | SC/ W/302/Q/417L/243. | రు. 780/- |

టెండరు డాక్యుమెంట్లు ప్రతి దానికి (పోస్టేజ్ ఛార్జీలతోసహా) రు. 5/- నగదు లేక మణియార్డరుద్వారా చెల్లించిన (వాపసు యివ్వబడవు) డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్) సికింద్రాబాద్‌నుండి 6-12-1960 మధ్యాహ్నం 1-0 గం. వరకు పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పి. డబ్ల్యు. డి.
## టెండర్ నోటీసు
(తిరిగి పిలుచుట)

పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుండియు మరియు ప్రసిద్ధమయిన ఫర్ములనుండి ఈ దిగువ నుదహరించినపని సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

| వ. నెం. | పని పేరు | కంటాక్టు మొత్తము (ఉజ్జాయింపు) | కంట్రాక్టు విధానము | బయానా సొమ్ము మొత్తము | పని పూర్తి చేయవలసిన కాలము | టెండర్ ఫారం ఖరీదు |
|---|---|---|---|---|---|---|
| | హైద్రాబాద్ హిమాయత్ సాగర్ హైద్రాలిక్ రిసెర్చి లేబరేటరీవద్ద కెనాల్ మోడల్ బ్రిడ్జ్ కట్టుటకు. | 1,07,700/- | పీస్‌వర్కు కె. 2. | 2,698/- | 9 నెలలు | 10-50 |

ది. 6-12-60 సా॥ 3-30 వరకు ఈ దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సా॥ 4 గం॥ లకు టెండర్లు తెరువబడును. టెండర్ ఫారములు షెడ్యూలు రేట్లు స్పెసిఫికేషన్సుతో సహా ది. 24-11-60 నుంచి 3-12-60 వరకు ఆఫీసు పనిచేయు కాలమునందు పైన ఉదహరించిన ఖరీదుకు అమ్మబడును. అనుభవపత్రాన్ని క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్ దాఖలు చేయనర్హులు.

పై పని యం.డి.యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. ఆగ్రిమెంటుబాండుపై సంతకము చేసిన 9 నెలలలోగా పని పూర్తిచేయవలయును. బయానాసొమ్ము మొత్తము ఎగ్జిక్యూటివ్ యింజినీర్ స్పెషల్ డివిజన్ నెం. I హైద్రాబాద్ వారిపేర ట్రెజరీలో దాఖలు చేయవలయును-

(సం) టి. వీర్నాధ్ రాయ్
సూపరింటెండింగ్ యింజినీర్ హెడ్ క్వార్టర్స్ సర్కిల్ హైద్రాబాద్- (ద)

మీరు సైకిలు కొనుక్కోవాలంటే మీరూ మీ వాళ్లూ కూడా అనేకవిధాల బడ్జెటు తగ్గించుకోవలసి రావచ్చు – ఐస్క్రీములకనండి, కాఫీ ఫలహారాలకనండి, చీరా సారే అనండి, సగ నట్రా అనండి....
అందుచేత ఆ కొనేదేదో ఉత్తమోత్తమమైనదే కొనాలనిపించడం సహజం. హెర్క్యులిస్ కొనండి. కంటికి ఇంపైన రూపం, ఎదురుగాలిలో కూడా సునాయాసంగా వెళ్లడానికి అనువుగా తీర్చిదిద్దిన రూపురేఖలు, హాయిగా, సాఫీగా సాగిపోయే నడక -- ఇవి దీనికి ప్రథమస్థానం సంపాదించిపెట్టాయి. ప్రపంచావనిని 134 పైచిలుకు దేశాల్లో హెర్క్యులిస్‌నే మిగతావాటిమీద ఎన్నికచేస్తున్నారు.
ఇండియాలో అన్నిటికన్నా పెద్దదైన ఫ్యాక్టరీలో, సర్వాంగ సమగ్రమైన సాధన సంపత్తితో నిర్దిష్ట ప్రమాణాలకు క్రూ. చ తప్పకుండా తయారుచేసిన విభాగాలతో హెర్క్యులిస్ సైకిలు నిర్మించబడుతోంది.
"స్ప్రా-గ్రేనొడైజింగ్" పద్ధతిలో తుప్పు పట్టడానికి ఏమాత్రం ఆస్కారం లేకుండా కట్టుదిట్టం చేస్తారు. ఆపైన ముమ్మారు ఎనామెల్ చేయడంవల్ల సైకిలు ధగధగ మెరుస్తూ వుంటుంది.
మీ సైకిలు పెట్టుబడిలాటిది- హెర్క్యులిస్ మీ సొమ్ముకి పూర్తి విలువనిస్తుంది.



"అన్నట్టు నా హెర్క్యులిస్ తాళం వేశానో లేదో చూసుకొని వస్తా"
హెర్క్యులిస్ అతని అమూల్యమైన చరాస్తి

## హైద్రాబాద్ పిలుపు

(హైద్రాబాద్‌లో వేళల మార్పును గమనించండి)

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) జాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్లక్ష్యతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

**NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)**



రు. 6/- రిస్ వాచీ

15 జువల్సు రిస్టు వాచీ వైన్ సిస్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ యివ్వబడినట్టిది రు. 6/- లకే లభించును. పోస్టేజి రు. 1-25 అదనం.

నోటు:- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency, [G. P. H.] Abarsha Nagar, Azabpeer DELHI.


## నగర వార్తలు

### మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సహకార యూనియన్ మున్సిపల్ కమిషనర్‌కు నవంబర్ 25 వ తేదీ తర్వాత ఏనాడైనా సమ్మెకు కార్మికులు దిగగలరని నోటీసు అందచేసినది. మున్సిపల్ కార్పొరేషన్ మరియు స్థానిక సంస్థల ఉద్యోగులకు పేకమిటి వివిధ సౌకర్యాల నిఘారసుచేసి పదమూడు నెలలైనా ఇంతవరకు ఆ విషయమై ఏమీ చేయనందున సమ్మెకు కార్మికులు తలపడుతున్నారు.

### డ్రైనేజి కార్మికుల చిహ్నపూర్వక సమ్మె

డ్రైనేజి కార్మికులపట్ల అధికారులు ప్రదర్శిస్తున్న వైఖరికి ఆక్షేపణ తెలుపుటకు ఈ నెల 9 వ తేదీన చిహ్నపూర్వక సమ్మె జరుపనున్నారు. డ్రైనేజి ఉద్యోగుల సంఘం నిర్ణయించినది. అక్టోబర్ 29 నుండి ఈ సంఘ సహాయ కార్యదర్శి బి. బుచ్చయ్య నిరశనదీక్షలో ఉన్నాడు.

### పాలిబండలో సహకార దినోత్సవం

పాలిబండలోని చేనేత సహకార సంఘ ఆవరణలో అంతర్జాతీయ సహకార దినోత్సవం జరుపుకోబడినది. హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు చెన్న జ్ఞానోబ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించాడు. శ్రీ జ్ఞానోబ సహకార దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు. ఆర్థికాభ్యున్నతి దినివల్లనే సాధ్యమన్నారు.

### నిజాం ప్రయివేటు మాజీ ఉద్యోగుల ప్రదర్శనలు

నిజాం ప్రయివేటు ఎస్టేటుకు చెందిన మాజీఉద్యోగస్తులు పూర్వసువాసినులు నగరంలోని వివిధబస్తీలలో ప్రదర్శనల జరిపి సెక్షనులో శాశ్వతాలికంగా హెచ్చింపుగా చేయబడిన రు. 5 కమ్యూనికేషన్ తమకు లభించాలని కోరాయి. మురళీధర్ బాగ్‌లో జరిగిన వీరిసమావేశానికి టి. అంజయ్య ఎం. ఎల్. ఏ- అధ్యక్షత వహించాడు.

### న్యూయార్కు ప్రత్తి

| న్యూయార్కు | నవంబరు 7 |
|---|---|
| ప్రారంభం | 31—73 |
| ముగింపు | 31—68 |

# వరకట్నం ప్రాధాన్యాన్ని కోల్పోయింది

## మారిన పరిస్థితుల్లో దాని అవసరమేలేదని పలువురి అభి భాషణ

సికింద్రాబాద్, నవంబర్ 7

పూర్వకాలంలో ఏ పరిస్థితుల్లో వరకట్నం సృష్టింపబడినదో నేడు అట్టి అవసరాలు లేవని అందువల్ల వరకట్నం దాని ప్రయోజనాల నేడు కోల్పోయిందని సుల్తాన్‌బజారు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి అభిప్రాయపడినారు.

సికింద్రాబాద్ మహిళా సేవా సమాజ ఆధ్వర్యంలో జీరాక్లబ్‌లో జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ డాక్టర్ శ్రీ దేవి వరకట్న వ్యతిరేక ఉద్యమాన్ని గూర్చి మాట్లాడుతూ సంఘములో స్త్రీ స్థానం ఏయే పరిణామాలకు లోనవుతూ వచ్చిందో వివరించారు. ఈ గోష్ఠికి రాష్ట్ర గవర్నర్ సతీమణి అధ్యక్షత వహించారు. పూర్వం మహిళలకు విద్యలేకపోవడం, ఆస్థిలో భాగం లేకపోవడంవల్ల ఒక విధమైన ఆర్థిక సర్దుబాటుగా వరకట్నం సృష్టించబడిందని కాని నేడు పరిస్థితులు మారినందుకు స్వాతంత్ర్యం లభించినదని కొంతమేరకు ఆర్థిక స్వాతంత్ర్యంగూడా దొరికిందని అన్నారు.

శ్రీమతి జ్ఞానకుమారి హెడా మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో స్త్రీ ప్రధానపాత్ర వహించినని ఇప్పుడు వరకట్నపు పీడను నిర్మూలించగలదని అన్నారు.

డాక్టర్ పి. శ్రీధర్ ఉద్యోగాలు చేసే స్త్రీల సాధక బాధకాల వివరించారు.

శ్రీమతి శ్యామలాదేవి గూడా మాట్లాడారు.

### ఆచార్య రంగా షష్టిపూర్త్యుత్సవం

విజయవాడ, నవంబరు 7

అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా షష్టిపూర్తి ఉత్సవం నేడిక్కడ వైభవంగా జరపబడింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ వైస్‌ఛాన్సలర్ శ్రీ లక్కరాజు సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీ సి. రాజగోపాలాచారి యీ సందర్భముగా ప్రసంగిస్తూ రంగా ముఖ్యముగా రైతులకు-చేసిన స్వార్థరహిత సేవ వలన ఆయన గట్టి సైనికుడుగా నిలిచారన్నారు. "మాప్రత్యర్థులు ఆయన యినుప కవచాన్ని ఛేదించలేరు" అని అన్నారు. కష్టించి పని చేయడముద్వారానే ఎవరైనా ప్రజల గౌరవాన్ని పొందగలరన్నారు.

స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ, యు. పి. స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పాలివాల్, శ్రీ ఎం. రత్నస్వామి ప్రభృతులు రంగాను అభినందిస్తూ ప్రసంగించారు.

అనేకమంది మిత్రులు, స్థానిక సంస్థలు, కొన్నిరాష్ట్రాల స్వతంత్ర పార్టీ శాఖల తరపున శ్రీ రంగాకు పూలమాలలు సమర్పించబడినవి.

శ్రీయుతులు కె. ఎం. మున్షీ. వి పి. మీనన్, ఎ.డి. ప్రొఫ్ బెజవాడ రామచంద్రారెడ్డి, ఎస్. కె. డి. పాలివాల్ మరియు తన తరపున శ్రీ మసానీ రంగాకు వెండివళ్ళాన్ని బహూకరించారు.

### కటాంగా రాష్ట్రం కాంగోనుండి విడిపోదు

ప్రెసిడెంట్ కసవుబు విశ్వాసం

ప్యారిస్, నవంబరు 7

కాంగో అధ్యక్షుడు కసవుబు విదేశాంగ మంత్రి బోంకోకోతో జనరల్ అసెంబ్లీసమావేశానికి వెడుతూ ఇక్కడ విలేఖరులతో ముచ్చటించిన సందర్భముగా కటాంగా కాంగోనుండి విడిపోయి ఉంటుందని తాను నమ్మడము లేదన్నారు.

సమితి కాంగోకు రాజీకై ఒక కమిషన్‌ను పంపాలనే ప్రశ్నపై తాను జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తానని కసవుబు అన్నారు. దానివలన కాంగో అంతరతవ్యవహారాలలో అనవసర జోక్యము కలిగించుకొన్నట్లే కాగలదన్నారు.——

### లారీ క్రింద పడి బాలుని మృతి

హైద్రాబాద్, నవం 7

సైకిల్‌పై వెళ్ళే 11 సంవత్సరాల కుర్రవాడు ఆంధ్రప్రదేశ్ సచివాలయ సమీపంలో మిలిటరీ లారీ క్రింద బడి వెంటనే ప్రాణం విడచాడు. పిల్లవాని ఆచూకి తెలియలేదు. బండిని నడుపుచున్న రతన్‌సింగ్ నిర్బంధించబడి జామీన్‌పై విడుదల పొందాడు.

### ప్రధాన మంత్రి పోలీస్‌పతకం

8 పతకాలలో ఆంధ్ర ప్రదేశ్‌కు ఒకటి లభ్యం

నిజాపూర్, నవం 7

అష్టమ అఖిల భారత "పోలీస్ డ్యూటీ మీట్" సందర్భంగా తుది రోజైన 6 వ రోజున ప్రాణరక్షణ చేసినందుకు 8 గురు పోలీస్‌లకు ప్రధాన మంత్రి పోలీస్‌పతకాలు బహూకరించబడినవి. నిన్న సాయంత్రం పతకాలు గవర్నర్ శ్రీ బి. రాంకృష్ణారావుచే పోలీస్‌వారి రోట్ కాలర్లకు తగిలించబడ్డాయి శ్రీ ఎస్. ఐ. గణపతిరావు (ఆంధ్రప్రదేశ్), ఠాకుర్ దయాలీ (బిహార్), మోహన్‌లాల్ కానిస్టేబుల్ (మధ్యప్రదేశ్), కానిస్టేబుల్ వి. జి. రంగారావు (మద్రాస్), కానిస్టేబుల్ వి.సి.రాంచంద్ర (మైసూర్), మోహన్ సింగ్ దాగ్వల్ (ఉత్తర్ ప్రదేశ్), కానిస్టేబుల్ జైనుల్ అబ్దుల్ ఖాన్ (ఉత్తర ప్రదేశ్), కానిస్టేబుల్ డి. ఎల్. బిస్వాస్ (కలకత్తా) అనువారలు పైపతకాలు పొందారు.

పోలీస్‌వారు ప్రాణరక్షణలోచేసిన సాహసాలను గుర్తించి వారికి ఉత్సాహం కలిగించుటకయి 1958 లో ఆరంభింపబడిన ప్రధానమంత్రి పోలీస్ పతకాలు ఆ సంవత్సరం 8 గురికి జైపూర్లో జరిగిన "పోలీస్ డ్యూటీ మీట్"లోను 1959 లో 9 గురికి పాట్నాలో జరిగిన "డ్యూటీమీట్"లోను యివ్వబడినవి.

### మహబూబ్‌నగర్ జిల్లాలో గీత పారిశ్రామిక నాయకుల పర్యటన

మహబూబ్‌నగర్, నవం 7

మహబూబునగరు జిల్లా మొత్తము గీతపారిశ్రామిక సహకార సంఘముల సందర్శించు నిమిత్తము ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ అయిలేని లింగయ్య ఎం.ఎల్.సి. మరియు శ్రీ ఎం. బుచ్చయ్య కార్యదర్శి, శ్రీ టి. సాంబయ్యగారు 3-11-60 నుండి 5-11-60 వరకు జిల్లా పర్యటనజరిపి కల్వకుర్తి, నాగర్‌కర్నూలు, వనపర్తి, మఖ్‌తల్ మరియు మహబూబునగరులో ఆయా ప్రాంతాల సంఘాల వారిని సమావేశపరచిరి.

ప్రభుత్వముచే మంజూరి యివ్వబడిన గీత సహకార సంఘములను సక్రమంగా నడిపి, గీత పారిశ్రామికుల ఆర్థిక పరిస్థితిని చక్కబరచుటకై ఉపయోగపడు విధమున ప్రయత్నించవలసినదిగా ఉద్బోధించటం జరిగినది. పెట్టుబడిచార్జ్ల పెత్తనాన్ని గీత పరిశ్రమ నుండి తొలగించుటకై శ్రీ సంజీవయ్యగారి ప్రభుత్వము కలిగించిన సదవకాశాన్ని సద్వినియోగము చేసి అత్యధిక సంఖ్యతో సంఘములను సాధించుటకై ఫెడరేషన్‌కు శాయశక్తుల తోడ్పడవలసిందిగా కోరనైనది.

సహకార వ్యవస్థను గీతపరిశ్రమతో అభివృద్ధి పరచుటకై అందరు కలిసి కట్టుగా, పనిచేయవలసిందిగా కోరడమైనది.

### భూమి తగాదాలో కెప్టెన్ అన్సారిపై దౌర్జన్యం

మెదక్ నవంబర్ 7

నవంబర్ 2 న రాత్రివేళ భూమి తగాదా విషయంలో కెప్టెన్ అన్సారిని గాయపరచిన మహబూబ్ అలీ, అతని అనుయాయులు సంగారెడ్డి పోలీస్‌చే నిర్బంధంలోకి తీసుకోబడి జామీన్‌పై విడుదల కాబడ్డారు.

తన భూమిపైకివచ్చిన మహబూబ్ అలీని రావద్దని కెప్టెన్ అడ్డు పడగా కర్రలు, కత్తులు, ధరించిన 6, 7 గురి ముఠా యొకటిఆతనిమీద పడిగాయపరచారట. రక్తము కారుచున్న గాయములతో కెప్టెన్ వైద్యశాలకు చేర్చబడినాడు.——

### వేలూరులో పంచాయత్ రాజ్ దినోత్సవం

వేలూరు, నవం 7

పంచాయతీ రాజ్య వార్షికోత్సవ సందర్భంలో వేలూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ శ్యాంరావు నాయకత్వంలో పంచాయతీ సభ్యులు గ్రామ ప్రముఖులు పారిశుద్ధ్య కార్యక్రమములో పాల్గొన్నారు. గ్రామస్థులు తమ గృహములను, పరిసరాలను పరిశుభ్రం చేసుకొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఊరేగింపుగా బయలుదేరి పంచాయతీ పరిపాలన వర్ధిల్లాలని నినాదాలు చేసుకుంటూ గ్రామం అంతా తిరిగారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 4 గంటలవరకు రంగం చెర్వుకు 50 ఫిట్లు పొడవు, 9 ఫిట్లు వెడల్పుతోపడిన గండిని శ్రమదానంచే పూర్తి చేసినారు. హరిజనులు సమితి నుండి మంజూరి అయిన మంచినీటి బావిని 8న్నర గజములు త్రవ్వినారు. విశేష కార్యక్రమముతో సభముగిసింది.

### జ్యోతిర్వేద సంసత్

అత్యవసర సమావేశము

సికింద్రాబాదు, నవం 7

మైలారుగడ్డలో పైసంసత్ కార్యాలయమున నేడు శ్రీ మదాచార్య రఘునాథ చక్రవర్తి అధ్యక్షతన సభ జరిగినది. ఆగస్టు 28 వ తేదిగల గోలకొండ పత్రికలో ప్రచురింపబడిన జ్యోతిర్వేద సంసత్తువారి తీర్మానమునుచూచిన కొందరు పెద్దలు గమకు ఆశాస్త్రములో ప్రవేశము లేకపోయినను ప్రజాక్షేయస్సుకు భంగకరంగా విరుద్ధ ప్రచారములు చేస్తున్నారు- అట్టి వాటిని ఈసభవారు ఖండించిరి- వాదోపవాదములకు పూనుకొనువారు బహిరంగముగా ఎదుటకువచ్చి వ్రాతమూలకముగా తను ఆక్షేపణలు తెలిపిన యెడల వ్రాతమూలకముగా సమాధానమివ్వనున్నటుల ఈ సభవారుచేసిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను-

కార్యదర్శి బి- సూర్యనారాయణ శర్మ కృతజ్ఞతలతో సభ ముగిసినది-

### కడప పురపాలక సంఘ 1958-59 నివేదిక

హైద్రాబాద్, నవం 7

కడప పురపాలక సంఘ పరిపాలన క్రమంగా నిర్వహించబడినట్లు 1958-59 నివేదికవల్ల తెలియుచున్నది. ఈ వ్యవధిలో 11 ప్రాథమిక పాఠశాలలు పురపాలక సంఘంచే నిర్వహించబడినవి- అందు 2585 గురు బాలికలు 5275గురు బాలురు యుండిరి ఇంకా పాఠశాల వయస్సుగల 1,850 గురు బాలికలకు, 1,160గురుబాలురకు వసతి కల్పించాల్సియుండిరి- పైనివేదికా కాలంలో 8 ఉన్నత పాఠశాలలు నిర్వహింపబడినవి- అందలి విద్యార్థుల సంఖ్య 996-

పురపాలక సంఘ ఆదాయం రు- 5,96,274 ఖర్చు రు- 5,22,681 యున్నట్లు నివేదికవల్ల విదితమైంది- ఖర్చులో రు- 63,716 కార్యాలయ నిర్వహణకు రు- 27,639 రోడ్ల నిర్మాణమునకు రు- 74,057 సెకండరీ విద్యకు రు-1,41,972 ఆరోగ్యమునకు, రు- 48,496 వీధిదీపాలకు, రు- 72,847 ప్రాథమిక విద్యకు, రు- 59,088 నీటిసదుపాయము మరియు మురికి కాలవలకు, రు- 11,186నగర ప్రణాళికకు, రు- 18,853 యితర లాభదాయకపనులకు వినియోగించబడినవి-

### నవంబరు 10 న పిల్లల దినం

సికింద్రాబాద్, నవం 7

నవంబర్ 10 న ఆంధ్రప్రదేశ్ ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్ ఆధ్వర్యమున పిల్లలదినం భారీయెత్తున జరపాలని శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షతన గత వారం జరిగిన సమావేశంలో నిర్ణయించనైనది. ఈ ఉత్సవంలో బాదాపు 11 పాఠశాలలు పాల్గొంటాయి.


6 వ సంయుక్త వారము

అశోక్ పిక్చర్స్ **కల్పన**

అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి

**రాయల్**

హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

**కృష్ణా అలంకార్**

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

జగన్ పిక్చర్స్ విడుదల.

Trupix.



35 వ సంయుక్త వారం

గురుదత్ సమర్పించు

**చౌధ్వీకా చాంద్**

**ప్రభాత్** హైద్రాబాద్.

ఆటలు: 6-30, 9-30. గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

(Trupix)


## పౌరోపన్న వాసపారాలు

మెసర్స్ కల్పసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 7

(క్వింటల్ ధరలు)

| | రు. న | రు.న. |
|---|---|---|
| నానకరాంలు | 54-40 | 62-50 |
| గర్కలు | 45-50 | 48-70 |
| పాలకుర్లు | 57-30 | 61-10 |
| 24 నంబర్లు | 65-20 | 67-80 |
| బంగారుతీగెలు | 58-90 | 66-10 |
| గుజ్జులు | 61-65 | 63-80 |
| గొట్టెబియ్యం | 43-75 | 44-60 |
| కుసుమబియ్యం | 58-90 | 60-75 |
| దొడ్డు బియ్యం | 50-10 | 51-90 |
| నెంబర్లు | 54-30 | 59-90 |
| సాంబర్లు | | |
| కొత్తసాంబర్లు | 65-20 | 74-10 |
| నూకలు | 34-10 | 46-40 |
| వరంగల్ సాం॥ | | |
| జన్నిగోధుమలు | 62-50 | 66-98 |
| కుస్మలు | 60-75 | 67-00 |
| కందులుపెద్దవి కొ॥ | 46-41 | 49-12 |
| కందులుచిన్నవి కొ॥ | 41-10 | 42-87 |
| మినుములు | 43-00 | 46-44 |
| పెసలు | 46-00 | 47-00 |
| శెల్లం | 32-00 | 45-00 |
| పెసళ్ళు కొ॥ | | 45-00 |
| తెల్లజొన్నలు | 44-65 | 47-33 |
| పచ్చ జొన్నలు | 36-25 | 36-30 |
| మిరపకాయలు | 130-00 | 220-00 |
| పసుపు | 102-00 | 108-00 |
| ఉల్లిగడ్డ కొ॥ | 20-00 | 26-10 |
| చింతపండు కొ॥ | 50-00 | 100-00 |
| నల్ల పులువలు | 37-51 | 40-20 |
| తెల్లపుప్పులు | 105-00 | 118-00 |
| సద్దలు | 44-00 | 44-10 |
| పెద్ద కందిపప్పు | 67-00 | 69-66 |
| చిన్న కందిపప్పు | 58-00 | 60-75 |
| సెనగపప్పు | 55-37 | 56-00 |
| పెసరపప్పు | 58-00 | 60-75 |
| మినుపపప్పు | 63-50 | 64-30 |
| ఆముదాలు | 60-78 | 62-52 |
| లంకపిండి | 42-00 | 42-87 |
| ఇలాతికాయ చి॥ | 70-00 | 75-00 |
| యెర్రనువ్వులు | 102-00 | 103-00 |
| పత్తి-నూనె | 195-00 | |

నేటి ప్రపంచములో నిజాయితీకి స్థానములేదు. అనే సత్యమును రుజువు పరచుగాథ చిత్రము- రూప్‌కళా పిక్చర్స్

**శ్రీ మాన్ సత్యవాది**

తా: రాజ్‌కపూర్, షకీల, మహమూద్, నజీర్ హుసేన్, రాధాకిషన్.

దర్శకత్వం ఎస్. ఎమ్. అబ్బాస్

సంగీతం దత్తారామ్

**తేది & థియేటర్లకై ఎదురుచూడండి.**

మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

(Trupix)

## వరంగల్ జిల్లాకాంగ్రెస్ తీర్మానాలు

వరంగల్, నవంబర్ 7

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము 6. 8-11-1960 నేడిన శ్రీమతి కనకరత్నమ్మగారి అధ్యక్షతన జరిగినది.

అందు అంగీకరింపబడిన తీర్మానముల సారాంశం ఈ దిగువ ఇవ్వబడుచున్నది.

1. ఫిరోజుగాంధీ మరియు మానుకోట తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ దామోదర రెడ్డిగారి మరణములకు ఈ కమిటీవారు తమ సంతాపమును ప్రకటించినారు.

బాధ్యతగల కాంగ్రెస్‌వారు జిల్లా కాంగ్రెస్ కార్యవిధానమును సమన్వయ పరుచుకొని వ్యవహరించుట లేదనియూ, కొన్ని సందర్భముల కాంగ్రెసేతర వ్యక్తులతో కలిసి కాంగ్రెస్ విధానానికి విరుద్ధముగా వ్యవహరిస్తున్న విషయము చర్చించబడి పూర్తి వివరములు సేకరించి రాబోవు సమావేశమునందు ప్రవేశపెట్టుటకు కమిటీ కార్యదర్శిని కోరనైనది.

వివిధ సంస్థలలో పనిచేయుచున్న బాధ్యతగల కాంగ్రెస్ నాయకులు శాసన సభ్యులు జిల్లాకు సమితి అధ్యక్షులును తమతమ కార్యక్రమ వివరములు జిల్లా కాంగ్రెస్‌కు తెల్పుతూ కార్యవిధానమున జిల్లా కాంగ్రెస్ విధానమునకు సన్నిహితముగా వ్యవహరించుటకు కోరబడినది.

స్థానిక సంస్థల్లోనూ, జిల్లా పరిషత్తు, జిల్లాకు సమితులలోనూగల కాంగ్రెస్ పార్టీసభ్యులు పార్టీ సమావేశములు జరుపుకొనుచూ కాంగ్రెస్ విధానమును నిర్ణయించుకొని అధికార సమావేశములందు ఏక మార్గమున వ్యవహరించవలెనని కోరబడినది.

మండల సంఘాలు లేని ప్రాంతమున అడహాక్ మండల కమిటీలు స్థాపించుటకు అధ్యక్షులకు అధికారమివ్వనైనది.

జిల్లా కాంగ్రెస్ నిధికి విరాళాలు సేకరించుటకు వివిధ ప్రాంతములకు వేరువేరుగా శ్రీ యి. వెంకట్రామనర్సయ్య ఎం.ఎల్ ఏ. శ్రీ బి. కేశవరెడ్డి, ఎమ్.ఎల్ ఏ శ్రీ కె. కేశవరెడ్డి ఎమ్.ఎల్.ఏ. శ్రీ ఎ. బుచ్చయ్య (మునిసిపల్ చైర్‌మన్) శ్రీ టి ఎస్. మూర్తిగారిని శ్రీ ఏపూరు లక్ష్మారెడ్డి ఎమ్.ఎల్.సి. శ్రీ ఇ. జనార్దనరెడ్డి శ్రీ జి. రామలింగం ఎమ్. ఎల్. ఏ. శ్రీ ఎస్. నరసింహారెడ్డి శ్రీ ఆర్. వీరయ్య శ్రీ నూకల జగన్నాథరెడ్డి శ్రీ రావుల బాలకృష్ణారెడ్డి శ్రీ సి. రంగారెడ్డి శ్రీ వి. వి. గోపాలసుబ్బరాజు గారలతో కూడిన కమిటీలు నియమించబడినవి.

మహబూబాబాద్ తాలూకాలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన అనకట్ట (మునేరునదిపై) మరియు పంటకాలవను ప్రభుత్వంవారు స్వాధీన పరుచుకొని తగుమరమ్మతు చేసి అదనపు సాగుకునూ అధికోత్పత్తికనీ చర్య తీసికొనుటకు తీర్మానించనైనది.

నర్సంపేట తాలూకాలోని పాపాయిపేట గ్రామంవద్ద మునేరు నదిపైగల శిథిలమగుచున్న ఆనకట్టను ప్రభుత్వమువారు మరమ్మతు చేయుట కోరబడినది.

కృష్ణా గోదావరీ నదీ జలాల పంపిణి 1951 సంవత్సరమున ప్లానింగ్ కమీషన్ ముందు జరిగిన ఒడంబడిక ననుసరించి మాత్రమే జరుగవలెనని ఆ ఒడంబడికను తిరుగ తోడుటకు మైసూరు మహారాష్ట్రి ప్రభుత్వాలు ప్రయత్నించుట గర్హ్యమని సమావేశమున తీర్మానించ బడినది.

మహబూబాబాద్‌కు సమీపమున గల బయ్యారం, మెట్ల తిమ్మాపురం మొదలగు గ్రామాలలో లభిస్తున్న ముడి ఇనుము శుద్ధపరుచుటకు స్టీల్ ప్లాంటును మహబూబాబాద్‌లో నెలకొల్పుటకు ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించనైనది.

మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి లైనుకునూ రామగుండం విద్యుచ్ఛక్తి లైనుకునూ నర్సంపేట మానుకోట రోడ్డుగుండా కలుపవలెననియూ, వ్యవసాయ అవసరములకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలెననియూ ప్రభుత్వాన్నభ్యర్థిస్తూతీర్మానించనైనది.

తంతి తపాలా శాఖ

ఆంధ్ర సర్కిల్ తంతి తపాలా శాఖ కార్యాలయము ఉద్యోగుల యూనిఫారముల కుట్టుటకు స్టీల్ బెండర్లు కోరబడుచున్న వి. బెండరు ఫారములు కంట్రాక్టు నిబంధనలతో కుట్టవలసిన యూనిఫారముల వివరములచూపు షెడ్యూలు కాపీలను దరఖాస్తుపైన రు. 5/- (వాపసు యివ్వబడవు) అడ్వాన్సుగా చెల్లించి, పోస్టుమాస్టర్, జనరల్ పోస్టాఫీసు, హైద్రాబాద్ లేక పోస్టుమాస్టర్ విజయవాడనుండి పొందవచ్చును.

బెండర్లు సీల్డు కవర్లలో వుంచి పైన "యూనిఫారముల కుట్టుటకు బెండర్లు" అని వ్రాసి శ్రీ ఎ. స్వామినాథన్ ఎమ్ ఎ. బి. బి.ఎస్. డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, ఆంధ్ర సర్కిల్, హైద్రాబాద్ అడ్రసుకు రిజిష్టర్డు పోస్టువ్వారా 24-11-1960 మధ్యాహ్నం 1-00 గం॥ వరకు అందునట్లు పంపించవలెను. అట్టి బెండర్లు అదే రోజు సా॥ 4-00 గం॥ తాజరైన బెండరు దార్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును. నిరాకరించుటకు యెట్టి కారణము చూపక ఏ బెండరుగాని లేక తక్కువ బెండరుగాని అంగీకరించుటకు పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్ర సర్కిల్ వారు ఒప్పుకొనరు.

DA-1622 (5) 60


**ఆలిండియా రేడియో**

హైద్రాబాద్

ప్రణాళికా ప్రచార ప్రసారమునకు ఒక అసిస్టెంట్ ప్రొడ్యూసర్ కావలెను. నియమింపబడే వ్యక్తి ప్రణాళికా ప్రత్యేక కార్యక్రమములు, ప్రణాళికకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాధికారులతో సంప్రదింపులు నిర్వహించుట, అభివృద్ధి కేంద్రముల దర్శించుట, కార్యక్రమములరచనలు తయారుచేసి అట్టివాటిని అందజేయుట మరియు ప్రసారకార్యక్రమములు, మరియు అభివృద్ధి కార్యక్రమముల ప్రచారపు సందర్భమున అతనికి నిర్ణయింపబడిన ఇతర పనుల నిర్వహించుట. గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యము గలదు. అయితే అసాధారణమైన ఇతర యోగ్యతలు కలిగియుండేయెడల తక్కువ విద్యాయోగ్యతలుగల అభ్యర్థుల విషయము పరిశీలించబడును. తెలుగులో మంచి భాషాజ్ఞానము అవసరము. జర్నలిజం మరియు ప్రచారపు విషయము మరియు ప్రసారపు విషయములలో పూర్వానుభవము కలిగియున్నట్టి వారికి ప్రాధాన్యంగలదు. వయః పరిమితి లేదు. 6 మాసముల ప్రొబేషనుతో స్టాఫ్ ఆర్టిస్టుగా కంట్రాక్టును 1 నుండి 3 సం॥ ల వరకు రెన్యూవల్ పద్ధతిపైన నియామకము వుండును. అలవెన్సులు లేకుండా మొత్తము నెల జీతము రు. 300-600 శ్రేణిలో వుండును.

అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారములో వారి విద్యాయోగ్యతలు, అనుభవము, వయస్సు, ప్రస్తుతపు ఉద్యోగము, వేతనము, జర్నలిజం, ప్రచార విషయము, ప్రసారములగురించిన పూర్వానుభవము మున్నగువాటి పూర్తి వివరములు పొందువరుచవలెను. ప్రభుత్వోద్యోగులుకూడా అర్హులు. అయితే అట్టివారు యీ పదవికి ఎన్నుకోబడిన తరువాత ఉద్యోగము నిర్వహించ కూడదు పూర్వము దరఖాస్తులు పంపినట్టి అభ్యర్థులు తిరిగి పంప నవసరములేదు. దరఖాస్తులు స్టేషన్ డైరెక్టర్, ఆలిండియా రేడియో, హైద్రాబాద్ అడ్రసుకు 1-12-1960 వరకు అందజేయవలెను.

DA-675 (3) 60



## వేలం ప్రకటన

బేగంపేట ఏర్‌ఫీల్డ్ ఎదుటగల హైద్రాబాద్ ఏర్‌ఫోర్స్ స్టేషన్ నందు 1960 నవంబర్ 15 వ తేదీ మంగళవారం ఉ॥ 10-00 గంటలకు ఫోర్డ్ V8 సెలూన్ 32.5 H. P. 1946/47 మోడల్- మోటారు కారు బహిరంగ వేలములో అమ్మబడును. సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఏర్ ఫోర్స్‌స్టేషన్, హైద్రాబాద్ ఫోన్ నెం. 6551/EXT 3 తో సంప్రదించిన తరువాత ఆఫీసు పనిరోజులలో యెప్పుడైన ఉ॥ 8-00 నుండి 1-00 గం॥ మధ్యన కారును తనిఖీ చేసుకోవచ్చు.

సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఏర్ ఫోర్స్‌స్టేషన్, హైద్రాబాద్. ఫోన్. నెం. 6551/3.



## గొప్పవేలం అమ్మకము

19-11-1960 శనివారం ఉ॥ 10-00 గం॥

హైకోర్టు నియామకము ప్రకారము రిసీవర్స్- కమ్ కమిషనర్స్ ఉత్తరువు ప్రకారము వేలం జరుపబడుచున్నది.

సుల్తాన్ జెహాన్ బేగం వైస్ జహీర్ యార్ జంగ్ సి. ఎస్. నెం. 7 of 1958.

సికింద్రాబాద్ మున్సిపల్ హద్దులలో రైల్వే లైన్ సమీపమున కోహ్- మౌలాఅలీకి పోవు సిమెంటురోడ్డుపైన లాలాగూడవద్దగల కీర్తిశేషులైన నవాబ్ మొయినుద్దీన్ దౌలా బాగ్ వేలమునకు గలదు.

8 ఎకరముల భూమిలో 4 అందమైన సింగిల్ మరియు రెండంతస్తుల బంగ్లాలు, మంగళూరు పెంకుతోగల ఒక ఓల్డు దీనిలో మంచినీటి బావిగల దానిని ఒకేలాటుగా యెక్కువ పాటదారుపేరను మరియు బంగ్లాలకు ఎదురుగావున్న సిమెంటురోడ్డుపైన సుమారు 1 ఎకరపు భూమి ప్లాటున్నూ విడిగా వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి:

జె. మూసా & సన్స్

ఆక్షనీర్స్, దివాన్ దేవిడి, ఫోన్: 5111.